నేడు డయల్ యువర్ డీఎం

● మానుకోట డిపో మేనేజర్ శివప్రసాద్

మహబూబాబాద్ టౌన్, జూలై11 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు, పరిసర ప్రాంత ప్రజలు సెల్ : 85003 24880కు ఫోన్‌చేసి తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

పార్టీని నష్టపరిచే వ్యాఖ్యలు సరికాదు

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్



మాట్లాడుతున్న మేకల కుమార్

తొర్రూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్‌ను నష్టపరిచే విధంగా పార్టీ ద్వారా పదవులు పొందిన నాయకులు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో పదవులు పొందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పార్టీ పట్ల, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి పట్ల వ్యతిరేకంగా మాట్లాడుతూ కించపరిస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు చేపడుతుందన్నారు. నియోజకవర్గంలోఝాన్సీరెడ్డి చేసిన అభివృద్ధి గతంలో ట్రస్టు ద్వారా చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలు గుర్తించి పార్టీని గెలిపించారన్నారు. పార్టీ ద్వారా పదవులు పొంది మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ అతి పెద్ద పార్టీ అని అంతర్గత సమావేశాల్లో, నియామకాల్లో పొరపాట్లు జరగడం సహజమన్నారు. వాటిని బహిర్గతం చేసుకుని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఝాన్సీరెడ్డి పెట్టిన భిక్షతో పదవులు అనుభవిస్తూ మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవిటి సదాకర్, రాంరెడ్డి, మల్లారెడ్డి, హరీష్, రాజు, పరశురామ్ ఉన్నారు.

ఎకరాకు ఒక యూరియా బస్తా

● ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకం లింక్‌తోనే పంపిణీ

8



ఆనందం.. ఆనందం

● కొత్త రేషన్‌కార్డులు వచ్చేస్తున్నాయి
● సంతోషంలో పేదలు.. ఈ నెల 14 నుంచి పంపిణీ
● జిల్లాలో పాత రేషన్‌కార్డులు 2,43,202..
● మీసేవ నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 32,862 మంజూరు
● ప్రజాపాలనలో 12,851..



మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న పేదల కల సాకారం కానుంది. కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు అతి తొందరలోనే అవి అందనున్నాయి. ఇందుకు సంబంధించిన ముహూర్తం ఖరారు అయింది. ఈనెల 14 నుంచి కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో జూలై 14న రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీంతో పేదల్లో ఆనందం నెలకొంది. మహబూబాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 2,4,3202 వివిధ రేషన్‌కార్డులు ఉన్నాయి. వాటిలో 7,20,427 మంది సభ్యులున్నారు. మీసేవ నుంచి దరఖాస్తుల్లో 32,862 మంజూరు కాగా, ప్రజాపాలన నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 12,851 మంజూరు అయ్యాయి.

కొత్తరేషన్ కార్డులు ఇలా..

మహబూబాబాద్ జిల్లాలో వివిధ ఆహార భద్రత కార్డులు బీపీఎల్, ఏఏవై, ఈహెచ్‌హెచ్ కార్డులు మొత్తం కలిపి 2,43,202కార్డులు ఉన్నాయి. మీసేవ కేంద్రం ద్వారా ఈ నెల 27వరకు 40,002మంది (1,18,389 మంది సభ్యులకు) రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అందులో ఆర్ఐ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 4,248పెండింగ్‌లో ఉండగా.. తహసీల్దార్ ఆధ్వర్యంలో 284దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. డీఎస్‌వో అధికారి 390దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి పరిశీలన జరుగుతోంది. వచ్చిన దరఖాస్తుల్లో 32,862 దరఖాస్తులు (97,861 మంది సభ్యులు)మంజూరు లభించింది. అయితే 2,218 దరఖాస్తులు రిజక్ట్ అయ్యాయి. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు 37,587లు ఉండగా అందులో రెవెన్యూశాఖ అధికారులు 13,697 పరిశీలన చేశారు. అందులో 12,851 దరఖాస్తులను మంజూరు చేశారు. వీరందరికి కొత్తకార్డులు రానున్నాయి. అయితే ఈ కొత్త రేషన్‌కార్డులు పుస్తకం రూపంలో ఇవ్వనున్నారా.! లేక కార్డు రూపంలో ఇవ్వనున్నారా? అనేది స్పష్టంగా తెలియరాలేదు. దీంతో కొత్తకార్డులు వస్తుండటంలో ఆయా లబ్ధిదారుల్లో ఆనందం నెలకొంది.

గతంలో ఇలా...

ఇప్పటి వరకు మహబూబాబాద్ జిల్లాలో 2,43,202 వివిధ (ఆహారభద్రత) రేషన్‌కార్డులు ఉన్నాయి. అందులో 7,20,427 సభ్యులు ఉన్నారు. వారికి గతంలో 46,021 మెట్రిక్ టన్నుల దొడ్డురకం బియ్యం పంపిణీ చేసేవారు. కొంతమంది పేదలు ఆ బియ్యాన్ని తింటుండగా, మరి కొంతమంది ఆ బియ్యాన్ని తినకుండా అమ్ముకునేవారు. ఈ విషయం కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి వచ్చింది. సన్నబియ్యం ఇచ్చి ప్రజలకు మేలు చేయాలని భావించింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కలిసి సన్నబియాన్ని పేదల ప్రజలకు పంపిణీ చేయడం ప్రారంభించడంతో పేదల నుంచి సన్నబియ్యానికి డిమాండ్ పెరిగింది. గత జూన్ నెలలో 3 నెలలకు ఒకేసారి బియ్యం ఇవ్వడంతో రేషన్‌షాపుల వద్ద ప్రజలు పోటెత్తారు. గంటల తరబడి నిలబడి రైస్‌ను తీసుకోవాల్సి వచ్చింది. గత 30 నెల వరకు 82 శాతం వరకు ప్రజలు సన్నబియ్యం తీసుకోవడం గమనించదగ్గ విషయం.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత

● డీఎంహెచ్‌వో భూక్య రవిరాథోడ్



జెండాఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న భూక్య రవి రాథోడ్

మహబూబాబాద్ క్రైం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : జనాభా నియంత్రణ ప్రతీ పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి భూక్య రవి రాథోడ్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో జిల్లా ప్రధాన ఆస్పత్రి వద్ద శుక్రవారం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జనాభా నియంత్రణకు ప్రజలకు అవగాహన కలిగేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. జనాభా నియంత్రణలో భాగంగా కుటుంబ నియంత్రణ అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం ఐఎంఏ మీటింగ్ హాల్‌లో (మిగతా 8లో...)

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న లెనిన్‌వత్సల్ టొప్పొ

మరిపెడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని పీహెచ్‌సీ, మునిసిపల్ కమిషనర్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని ఐపీ వార్డు, లేబర్‌రూం, ఫార్మసిస్ట్ స్టోర్, ల్యాబ్, ఓపీ గదులను తనిఖీ చేశారు. అనంతరం అక్కడి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరగతిన పూర్తి చేసేలా అధికారులు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. మునిసిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి వార్డు ఆఫీసర్లు, సిబ్బందికి శానిటేషన్‌పై క్లాస్ తీసుకున్నారు. తహసీల్దార్ కృష్ణవేణి, కమిషనర్ విజయానంద్, మునిసిపల్, రెవెన్యూ, హౌసింగ్ అధికారులు ఉన్నారు.

సకల జనులను మోసం చేసిన బీఆర్ఎస్

● బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం
● కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు అంజయ్య



మాట్లాడుతున్న ఘనపురపు అంజయ్య

మహబూబాబాద్ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు కొట్లాడి తెలంగాణను సాధించుకుంటే.. అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పాలకులు సకల జనులను మోసం చేశారని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ఆరోపించారు. మహబూబాబాద్‌లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసి, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీని మానసికంగా దెబ్బతీసే విధంగా బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందన్నారు. 2018 చట్టాన్ని సవరించి (మిగతా 8లో...)

పారిశుధ్యంపై అప్రమత్తంగా ఉండాలి

డీపీవో హరిప్రసాద్

దంతాలపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్యంపై గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని డీపీవో హరిప్రసాద్ సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఏర్పడ్డ 26 గ్రామ పంచాయతీలకు ఇన్‌చార్జి కార్యదర్శులే విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన దంతాలపల్లి మండల కేంద్రంతో పాటు బీరిశెట్టిగూడెం, దాట్ల గ్రామ పంచాయతీలను (మిగతా 8లో...)



దాట్లలో సిబ్బందితో మాట్లాడుతున్న హరిప్రసాద్

యువత రాజకీయాల్లోకి రావాలి

● బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర
● మాజీ మంత్రి సత్యవతిరాథోడ్



యువగర్జన సదస్సులో మాట్లాడుతున్న సత్యవతిరాథోడ్

మహబూబాబాద్ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, వారు రాజకీయాల్లోకి వచ్చి, సమాజాభివృద్ధికి తోడ్పాటునందించాలని మాజీమంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ యువ గర్జన సదస్సును శుక్రవారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. తాను యూత్ నుంచి రాజకీయాల్లో వచ్చానని, తన 36 ఏళ్ల రాజకీయ చరిత్రలో సర్పంచ్ నుంచి రాష్ట్ర మంత్రిగా పని చేశానని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన తప్పుడు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఆరుగురు మంత్రులు ఆర్భాటాలు చేసి ఇలా వచ్చి అలా వెళ్లిపోయారే తప్ప మానుకోటకు నిధులు మంజూరు చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త కమిషనర్ల సర్కార్‌గా మారిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఎక్కువ స్థానాలు కేటాయించాలని సూచించారు. బీఆర్ఎస్ హయంలో చేసిన అభివృద్ధిని గ్రామాల్లో ప్రజలకు వివరించాలని చెప్పారు. బీసీలను 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మరో సారి మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, రిజర్వేషన్ ప్రకటించాకనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని డిమాం డ్ చేశారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, బీఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, సుధగాని మురళి, ఆవుల వెంకన్న, తప్పెట్ల వెంకన్న, నర్సింగం వెంకన్న, బానోత్ దాము నాయక్, షరీఫ్, వెంకట్‌రెడ్డి, గంధం ఉప్పలయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఆంగోతు కిషన్, సాయిలు, రాంచంద్రునాయక్ పాల్గొన్నారు.

చివరి శ్వాసవరకు ప్రజాసేవ : మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

తన జీవితం ప్రజాసేవకే అంకితమని, తన చివరి శ్వాస వరకు పేదలకు సేవ చేస్తానని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. 18 నెలల కాంగ్రెస్ పాలనలో ఎక్కడైనా తట్టెడు మట్టి పోశారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ హయంలో మూడు ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరైతే అందులో ఒకటి మానుకోటకు తీసుకువచ్చామని చెప్పారు. అభివృద్ధిపై దృష్టి సారించని కాంగ్రెస్ పాలకులు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై విమర్శలు చేయడమే పనిగ పెట్టుకున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత మంది బీఆర్ఎస్‌లో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచారని, పార్టీ కోసం పని చేస్తేనే ఉండాలని, లేదంటే బయటకు వెళ్లి పోవాలన్నారు.

ఉరకలెత్తుతున్న గోదావరి

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పోటెత్తుతున్న ప్రవాహం




రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది, సమ్మక్క బ్యారేజీలోకి వస్తున్న వరద నీళ్లు

● రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో..
● భూపాలపట్నం-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలకు బ్రేక్
● పేరూరు వద్ద 15.42 మీటర్లకు చేరిన నీటి ప్రవాహం
● పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
● జలమయం అవుతున్న లోతట్టు ప్రాంతాలు.. అధికారుల అప్రమత్తం
● సమ్మక్క సాగర్‌లోకి భారీ వరద... బ్యారేజిలోని మొత్తం గేట్ల ఎత్తివేత
● మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద
● 8.68 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
● మంగపేట మండలంలో గోదావరి వరదతో వ్యవసాయ భూములకు కోత

ములుగు, జూలై 11 (ఆంధ్రజ్యోతి) ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది వరవళ్లు తొక్కుతోంది. కన్నాయిగూడెం తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్క- సారలమ్మ బ్యారేజ్‌కు 7లక్షల కూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండడంతో బ్యారేజ్‌లో మొత్తం 59 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజ్ వద్ద 82.10 మీటర్ల నీటిమట్టం నమోదయింది. అదేవిధంగా ఏటూరునాగారం మండలం పుష్కరఘాట్ వద్ద గోదావరి క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం పుష్కరఘాట్ వద్ద ఉదయం 8 గంటలకు గోదావరి నీటిమట్టం 13.990 మీటర్లు ఉండగా మధ్యాహ్నం 2 గంటలకు 13.580 మీటర్లకు చేరి క్రమంగా పెరిగింది. సాయంత్రం 5 గంటలకు పుష్కరఘాట్ వద్ద గోదావరి నీటి 14.400 మీటర్లకు చేరింది. ప్రవాహం క్రమంగా పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరికకు దాటి ప్రవహించనున్నట్లు జల వనరుల శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. వాజేడు మండలంలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పూసూరు- ఎడ్జర్లపల్లి వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు- చంద్రుపట్ల, వాజేడు- గుమ్మడిదొడ్డికి గోదావరి ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయాయి. 163వ జాతీయ రహదారిపైకి గోదావరి వరద నీరు భారీగా చేరడంతో భూపాలపట్నం-హైదరాబాద్ జాతీయ రహదారిపై అంతరాష్ట్ర రాకపోకలు నిలిచిపోయాయి. మంగపేట మండలంలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. కమలాపురం బిల్ట్ ఇన్‌టేక్ వెల్ వద్ద గోదావరి నీటి మట్టం 8.5 పీట్లకు చేరుకుంది.

పూర్తి వివరాలు 7 లో..

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007 కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను జూలై 23, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
220062002241	[illegible]
శాఖ పేరు: [illegible]	
069562012153	[illegible]
శాఖ పేరు: భువనగిరి	
380162001182	[illegible]
శాఖ పేరు: గద్వాల్	
092062014524	[illegible]
092062015982	[illegible]
శాఖ పేరు: [illegible]	
068262009692	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
736262000362	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - చాంద్రాయణగుట్ట	
752662000815	[illegible]
752662000820	[illegible]
752662000984	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
180462009121	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
463362000144	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
477962000154	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
236662003202	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
466262000077	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ రాజేంద్రనగర్ II	
499962000078	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ [illegible]	
721362000865	[illegible]

ఋణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
111762002202	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-బంజారాహిల్స్ 14	
236562002462	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024362012473	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024462008030	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
006962011923	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible] క్రాస్ రోడ్	
386762001382	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024562009203	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-మియాపూర్	
111262003576	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
007562021386	[illegible]
శాఖ పేరు: [illegible]	
286362001294	[illegible]
శాఖ పేరు: [illegible], ఆంధ్రప్రదేశ్	
351462009862	[illegible]
శాఖ పేరు: [illegible]	
280862009015	[illegible]
280862009611	[illegible]
280862009634	[illegible]
శాఖ పేరు: కరీంనగర్	
043862007186	[illegible]
శాఖ పేరు: [illegible]	
222062001144	[illegible]

ఋణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: మహబూబాబాద్	
750162003986	[illegible]
శాఖ పేరు : [illegible], తెలంగాణ	
322262003047	[illegible]
శాఖ పేరు: మెదక్	
069062009832	[illegible]
శాఖ పేరు: ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562006468	[illegible]
204562006408	[illegible]
204562006464	[illegible]
శాఖ పేరు: [illegible]	
223262002416	[illegible]
శాఖ పేరు: [illegible]	
068362013176	[illegible]
068362016703	[illegible]
068362020964	[illegible]
శాఖ పేరు: రాజేంద్రనగర్	
131662003803	[illegible]
శాఖ పేరు: సిద్దిపేట	
069162014676	[illegible]
069162020617	[illegible]
069162023454	[illegible]
శాఖ పేరు: [illegible]	
221162001687	[illegible]
శాఖ పేరు: [illegible], తెలంగాణ	
363262008462	[illegible]
శాఖ పేరు: [illegible]	
221262001443	[illegible]
221262001447	[illegible]
శాఖ పేరు: [illegible]	
221362001416	[illegible]
శాఖ పేరు: [illegible]	
083662016631	[illegible]
శాఖ పేరు: [illegible]	
179762006079	[illegible]

తేది:12.07.2025
ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, వరంగల్, జనగాం, హనుమకొండ, మెదక్, సంగారెడ్డి, పెద్దపల్లి, భద్రాద్రి (కొత్తగూడెం), కరీంనగర్, జగిత్యాల్, జోగులాంబ (గద్వాల్) మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నిజామాబాద్, మహబూబాబాద్, నిర్మల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

సెల్ ఫోన్ చోరీ

ఫోన్‌పేలోని రూ.56,900 తస్కరణ..!

మరిపెడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఓ సెల్ ఫోన్ చోరీ చేసి.. ఫోన్‌పేలోని రూ.56,900 తస్కరణకు గురైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ విషయం శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం బయటికి పొక్కింది. బాధితులు, తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని మమత కిరాణానికి గత రెండ్రోజుల కిందట ఓ ఇద్దరు అపరిచిత వ్యక్తులు ద్విచక్ర వాహనంపై కిరాణం సరకుల కోసం వచ్చారు. ఆ కిరాణం షాపు నిర్వాహకులు సోమ శ్రీనివాస్ భార్య మమత షాపులో ఉండగా ఆమెకు నిత్యవసర సరకుల లిస్ట్ ఇచ్చి వాటిని ప్యాక్ చేయమని చెప్పారు. ఇంతలో ఆ ఇద్దరులో ఒకరు రూ.1 ఫోన్‌పే మా కుటుంబ సభ్యులకు చేయండి, సరకులకు అవసరమైన డబ్బులు తిరిగి మీ నెంబరుకు ఫోన్‌పే చేయిస్తామని చెప్పారు. మమత తనకు ఫోన్‌పే చేయరాదని చెప్పింది. ఇంతలో ఆమె కుమారుడు రాగా, అతనితో రూ.1ఫోన్ పే చేశారు. ఈ క్రమంలో ఆ ఫోన్‌పే పిన్ నంబరు పసిగట్టిన నిందితులు ఇద్దరు మమత సెల్ ఫోన్ చోరీ చేశారు.

క్షణంలోనే అక్కడి నుంచి ఉడాయించారు. గిరిపురం దగ్గర్లోని ఓ పెట్రోల్ బంక్, తానంచర్ల శివార్లోని మరో పెట్రోల్ బంక్ నుంచి వారి అకౌంట్‌లోని రూ.56,900 కొద్ది సేపట్లోనే డ్రా చేసుకున్నారు. అదే రోజు బాధిత కుటుంబం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంక్‌ల్లోని సీసీ కెమెరాల ద్వారా ఆ అనుమానిత ఇద్దరు వ్యక్తుల ఫుటేజీని పోలీసులు సేకరించి కేసు ఛేదించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది.

మందుపాతర పేలిన ఘటనలో

గాయపడిన వృద్ధుడి మృతి

- ఈనెల 4న వెదురుబొంగుల కోసం అడవికి వెళ్లిన కామయ్య
- మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాలు



కామయ్య (ఫైల్)

వెంకటాపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మందుపాతర పేలిన ఘటనలో గాయపడ్డ సోయం కామయ్య(65) అనే వృద్ధుడు శుక్రవారం మృతి చెందాడు. ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ముకునూరుపాలెం గ్రామానికి చెందిన కామయ్య అనే గిరిజనుడు ఈనెల 4వ తేదీన వెదురుబొంగుల కోసం అటవీ ప్రాంతానికి వెళ్లగా మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో గ్రామస్థులు హుటాహుటిన కామయ్యను గ్రామానికి తరలించి అక్కడి నుంచి వరంగల్‌లోని వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అదేరోజు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో కామయ్యకు ఎడమ కాలు మడిమ భాగం నుజ్జునుజ్జు అయి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈక్రమంలో వృద్ధుడైన కామయ్యకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. దీంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కాగా, ఆయనకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కామయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జీవనోపాధిలో భాగంగా వెదురుబొంగుల సేకరణకు వెళ్లి మావోయిస్టులు అమర్చిన మందుపాతరకు కామయ్య బలికావడంతో గిరిజనులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

పెద్దవంగర, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమవంతు సహకారం అందించాలని ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొరిపెల్లి ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూరు ఆధ్వర్యంలో గుండా సోమయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్, కుమార్తె మంజుల సహకారంతో విద్యార్థులకు భోజన ప్లేట్లు, వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మధుసూదన్, లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూరు అధ్యక్షుడు శ్రీదేవిరెడ్డి. ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED
★ వరంగల్ రైల్వేస్టేషన్ దగ్గరలోని శర్మ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మేనేజర్ కావలెను. 12గంIIల డ్యూటీ, జీతం : 10,000/- రిటైర్‌మెంట్ అయిన వారికి ప్రాధాన్యత. సంIIప్రIIి 9949338712
AJW-243332

WANTED
★ బేబీస్ లైఫ్ హాస్పిటల్‌లో మరియు ఇంట్లో పని చేయుటకు ఆయాలు మరియు స్వీపర్స్ కావలెను. రోడ్ నెం.1, కాకాజీ కాలని, హన్మకొండ. సంIIప్రIIి 9989510003
AJW-243218

WANTED
★ Multinational Company Part Time / Full Time work Training / Support Given. Contact : No.8106144217
AJW-243336

WANTED
★ Wanted Marketing Boy to Work in a Reputed Diagnostics Centre in Warangal Hanamakonda With Good Communication Skills. Contact.No : 9676042022, 9700288200, 9393113929
AJW-7670

WANTED HOSPITAL STAFF
★ LAB-TECHNICIANS (Experienced), PHARMACY BOYS (Experienced), A.O, COMPUTER OPERATOR & SUPERVISORS. Cont : GUARDIAN HOSPITAL, WGL. 2PM.
AJW-534

WATER PROOFING
★ బిల్డింగ్ లీకేజెస్, రూఫ్/స్లాబ్ లీకేజెస్, సైడ్ వాల్స్ (నిమ్ము), వాటర్ ట్యాంక్స్ మొదలగునవి వాటర్ ప్రూఫింగ్ రసాయనాల ద్వారా నివారింపబడును. 10 సంII గ్యారెంటీ. సంIIప్రIIి 7386961381
AJW-243337

PLOT FOR SALE
★ DTCP అప్రూవ్డ్ ప్లాట్లు EMI పద్ధతిలో (24 నెలలు) యాదగిరి గుట్ట @ జీడికల్ రామాలయం దగ్గర, ఇల్లు / కాటేజ్ / గెస్ట్ హౌజ్ కొరకు. 1 గుంII రూII3 వేలు. సంIIప్రIIి 8500664291
AJH-16216

FLATS FOR SALE
★ 1 BHK, 2 BHK & 3 BHK Flats with all facilities are for Sale @ 941 Sqft to 1914 Sqft with Reasonable prices at Vikas Nagar and Basit Nagar. Cell.No : 8897221187, 91775923357
AJW-243338

PLOT FOR SALE
★ వరంగల్ పబ్లిక్ స్కూల్ దగ్గర K.B.R రెసిడెన్సీ నందు 1450 S.Ft. 3BHK, (పాతది) గల "Flat" అమ్మకానికి కలదు. Cont: 9390983630
AJM-13683

PLOT FOR SALE
★ HNK హంటర్‌రోడ్ కోడెం కన్వెన్షన్ హాల్‌కి ఎదురుగా Lakeview నందు 3BHK, W/F 1820 S.Ft. (కొత్తది). అమ్మకానికి కలదు. Cont: 9390983630
AJM-13681

PLOT FOR SALE
★ KZP డిజిల్ కాలనీ (భువనినగర్) అక్షర స్కూల్ ప్రక్కన 3BHK, E/F 1470 S.Ft. 1st ఫ్లోర్ (కొత్తది) అమ్మకానికి కలదు. Cont: 9390983630
AJM-13682

HOUSE FOR SALE
★ HNK భీమారం, రుద్రమదేవి కాలని, రోడ్ నెం.8, భీమారం, Opp : KUC Police Station, 3/2 BHK Ready to Move మూడు ఇండిపెండెంట్ ఇండ్లు, 160 Sqy, Rs. 68 to 71 Lakhs కి అమ్మకానికి కలవు. సంIIప్రIIి 9118706786, 8074260608.
AJW-237247

FOR SALE
★ హనుమకొండలోని ఎర్రగట్టు గుట్ట కిట్స్ కాలేజి దగ్గర శ్రీ వెంకటేశ్వర రెస్టారెంట్ అమ్మబడును. సంప్రదించండి. సెల్.నెం : 6304180313.
AJW-243151

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

అన్నదాత.. జరభద్రం..!

- వానాకాలంలో పొంచి ఉన్న ప్రమాదాలు
- నిర్లక్ష్యంగా ఉంటే ప్రాణాలకే ముప్పు
- విష పురుగులు, పిడుగులు, కరెంట్‌తో జాగ్రత్త..
- వాగు దాటే సమయంలో అప్రమతంగా ఉండాలి



స్టార్టర్ బాక్స్‌ను నిర్లక్ష్యంగా తెరిచిన రైతు

లింగాలఘణపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం మొదలైంది.. రైతులు పొద్దున లేచింది మొదలు రాత్రి పొద్దుపోయే దాకా పొలాలే వద్దే పనుల్లో తలమునకలవుతారు. పని ధ్యాసతో జరగబోయే ప్రమాదాలను పసిగట్టలేక ప్రాణాల మీదకు తెచ్చుకునే సందర్భాలు ఎన్నో. వర్షాకాలంలో పిడుగులు పడే అవకాశాలు ఉంటాయి. విద్యుదాఘాతాలు, పాములు, తేళ్లతో ప్రాణగండం పొంచి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో అన్నదాతలు కాస్త జాగ్రత్తగా ఉంటే ప్రమాదాల నుంచి బయటపడొచ్చు.

పిడుగులు, వరదలతో భద్రం..

వానలతో తడవకుండా ఉండేందుకు రైతులు చెట్ల కిందకు పరుగెడుతుంటారు. ఆ సమయంలో ఉరుములు, మెరుపులతో పిడుగులు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పిడుగులు ఎక్కువ శాతం ఎత్తైన చెట్లమీద పడనుండటంతో ఆ సమయంలో చెట్ల కింద ఉన్నప్పుడు పిడుగుపాటుకు ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తించాలి. అలాగే, వర్షం కురిసే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదు. వర్షం సమయంలో తమ మొబైల్‌ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసుకోవడం మంచిది. వర్షం నుంచి తలదాచుకోవాలనుకుంటే వ్యవసాయ బావుల వద్ద వేసుకున్న గుడిసెలు, చిన్న పాకల వద్దకు వెళ్లాలి. లేదంటే బండరాళ్ల మాటున తలదాచుకోవడం శ్రేయస్కరం. వాగులు, వంకలు దాటే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలు..

వర్షాకాలం సీజన్‌లో రైతులకు ప్రధానంగా విద్యుత్ ప్రమాదాల గండం పొంచి ఉంటుంది. వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ పంపుసెట్ల కోసం ఏర్పాటు చేసిన స్టార్టర్ డబ్బాల్లో ఎలుకలు చొరబడి విద్యుత్ వైర్లను కొరుక్కుతింటాయి. దీంతో షాక్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది. స్టార్టర్ డబ్బా పైకప్పును తొలగించి వాడుతుంటారు. ఇది ఎంతో ప్రమాదకరం. తడి చేతులతో మోటార్ ఆన్ చేస్తే షాక్ వస్తుంది. స్టార్టర్ ఆన్ చేసే క్రమంలో రబ్బర్ చెప్పులు ధరించడం శ్రేయస్కరం. ట్రాన్స్‌ఫార్మర్ మీద విద్యుత్ సమస్య ఉత్పన్నమైతే సంబంధిత అధికారులకు సమాచారమిచ్చి పరిష్కరించుకోవాలి.



ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుదాఘాతంతో చనిపోయిన పాము

- విషపురుగులతో గండం..

విష పురుగులతో రైతులకు ఎంతో గండం నెలకొంది. వర్షాకాలంలో ఉక్కపోతకు పాములు బయటకు వస్తుంటాయి. ముఖ్యంగా పొలాల గట్లపై ఉన్న గడ్డిపొదల్లో పాములు, తేళ్లు తిరుగుతుంటాయి. అన్నదాతలు చెప్పులు లేకుండా పొలాల గట్లపై తిరుగుతున్నప్పుడు విషపురుగులు కాటేసే ప్రమాదం ఉంది. పశువులకు మేత వేసే క్రమంలో గడ్డిలో పాములు, తేళ్ల వెచ్చదనం ఉంటాయి. ఇలాంటి క్రమంలో పాముల నుంచి రక్షణ పొందాలంటే నేరుగా చేతులతో కాకుండా చేతికర్రల సాయంతో ముందుగా గడ్డిని తెప్పలుతెప్పలుగా వేరు చేయడం మంచిది.

స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేయాలి

బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



సమావేశంలో మాట్లాడుతున్న రాజయ్య

రఘునాథపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి మండల కన్వీనర్ మునిపట్ల విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, రాజయ్య మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేసిన బీఆర్‌ఎస్‌కు మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన 17నెలల నుంచి ప్రజలకు చేసింది ఏమి లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజకీయ జీవితమే వెన్నుపోట్ల చరిత్రగా మిగిలి పోయిందని విమర్శించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జీ వై.కుమార్ గౌడ్, ఆకుల కుమార్, గైని శ్రీనివాస్, పెండ్లి మల్లారెడ్డి, గూడ కిరణ్ కుమార్, కావటి రాజయ్య, మడ్లపల్లి సునీత, గవ్వాని నాగేశ్వర రావు, ముప్పిడి శ్రీనివాస్, హరీష్, బాబురావు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

జనగామ రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో జనగామ మునిసిపల్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో సమస్యలు పేరుకుపోయినా పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే నిలిచిపోవడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్న కూడా మునిసిపల్ అధికారులకు పట్టడంలేదని మండిపడ్డారు. ఐఎస్‌ఐ మార్క్ లేకుండా ఇష్టరాజ్యంగా వాటర్ ప్లాంట్‌ను నడుపుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారన్నారు. మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నంబర్లు వేయాలని, అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, రంగప్ప చెరువు పర్యాటన కేంద్రంగా తీర్చిదిద్దాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జోగు ప్రకాశ్, ఇర్రి అహల్య, భూక్య చందు నాయక్, పోతుకునూరి ఉపేందర్, కల్యాణం లింగం, పల్లెర్ల లలిత పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిషేధిత పత్తి విత్తనాల విక్రేత?

- బీటీ-త్రీ కేజీ ప్యాకెట్ రూ.750 తీసుకవచ్చి.. రూ.1800 విక్రయం

మరిపెడ రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుండెపూడిలో ప్రభుత్వ నిషేధిత, క్యాన్సర్ వ్యాధి సోకే ప్రమాదం పొంచి ఉన్న బీటీ-త్రీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గుండెపూడికి చెందిన నలుగురు వ్యక్తులు జోరుగా బీటీ-త్రీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారు. ఈ సంవత్సరం సుమారు 15టన్నుల బీటీ విత్తనాలు విక్రయించారనే సమాచారం. మండల ప్రాంతంలోని బుర్హాన్‌పురం, తానంచర్ల, బావోజీగూడెం, వెంకంపాడు, గిరిపురం, తదితర ప్రాంతాల్లో విక్రయించడమే కాకుండా సూర్యాపేట జిల్లాకు వీరి వ్యాపారం విస్తరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్, గుంటూరు జిల్లా కేంద్రాల్లో అతి తక్కువ (ధర కేజీ ప్యాకెట్ రూ 750) తీసుకవచ్చి, అధిక ధరలకు (కేజీ ప్యాకెట్ రూ.1500 నుంచి రూ.1800) రైతులకు విక్రయిస్తున్నారనే సమాచారంతో మానుకోట జిల్లా సీసీఎస్ పోలీసులు నిఘా పెట్టారు. అందులో భాగంగానే రెండు రోజుల కిందట గుండెపూడికి చెందిన వ్యక్తి వద్ద నుంచి బీటీ-త్రీ పత్తి విత్తనాలు రెండు కేజీలు దొరికాయి. కాగా, ఈ నలు గురు ముఠానే గత రెండు వారాల కిందట తొర్రూర్, సూర్యాపేట, గత సంవత్సరం మండల కేంద్రం శివారు దేశ్యా తండాలో పోలీసులకు దొరికారు. కాగా, ఈ నలు గురు వ్యక్తులపై పీడీ కేసు నమోదు చేయాలని వ్యవ సాయ శాఖాధికారులు పోలీసులకు సూచించినట్లు తెలిసింది.

గంజాయి పట్టివేత

గణపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు గంజాయిని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లేష్ తెలిపారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని ఠాణాలో నిందితుల వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మండలంలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన బెడ్డల శ్రీనివాస్ హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు. పని ప్రదేశంలోనే మహారాష్ట్రలోని బల్లార్షకు చెందిన సల్మాన్ మజీద్ ఖాన్‌తో పరిచయం ఏర్పడిందని పేర్కొన్నారు. గంజాయిని విక్రయించి ఈజీగా మనీ సంపాదించవచ్చని సల్మాన్ కిలో గంజాయిని శ్రీనివాస్‌కు అప్పగించారన్నారు. ఇదే క్రమంలో శ్రీనివాస్ తన గ్రామానికి చెందిన జనగాం ప్రేమ్‌తేజ్‌తో కలిసి గాంధీనగర్ శివారులో అనుమానాస్పదంగా తారస పడ్డారన్నారు. దీంతో ఎస్సై అశోక్ వారి వద్దకు వెళ్లడంతో ప్రేమ్‌తేజ్ అక్కడి నుంచి పారిపోగా శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కాగా, ప్రేమ్‌తేజ్ పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు అశోక్, అమూల్య, సిబ్బంది పాల్గొన్నారు.

గట్టమ్మ వద్ద ..

ములుగు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద గంజాయి తరలిస్తున్న బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు. శుక్రవారం గట్టమ్మ దేవాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఓ బాలుడు బైక్‌పై కనిపించాడని చెప్పారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా వెనక్కి తిరిగి పారిపోయేందుకు ప్రయత్నించాడని తెలిపారు. అతన్ని వెంబడించి అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా కిలో ఎండు గంజాయి లభించిందని అన్నారు. విచారించగా స్వగ్రామం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలకేంద్రంగా చెప్పాడన్నారు. అతన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని, ఆ యువకుడు మైనర్ అయినందున జువైనల్ హోంకు తరలించామని ఎస్సై పేర్కొన్నారు.

నారును నాశనం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

కొడకండ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రానికి చెందిన రైతు కోట రఘుపతి పొలంలో మూడెకరాల్లో నాటడం కోసం నెల క్రితం పోసుకున్న నారుపై గుర్తు తెలియని వ్యక్తులు గడ్డిమందు పిచికారి చేసి శుక్రవారం నాశనం చేశారు. రఘుపతి మాట్లాడుతూ రేపోమాపో నాటు వేసుకుందామనుకున్నట్లు తెలిపారు. ఉదయం పొలం వద్దకు వెళ్లి చూస్తే ఎకరానికి సరిపడా నారు నాశనమైందని వాపోయాడు. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డిమందు నారుపై పిచికారి చేసినట్లు కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు.

హైవేపై ఏర్పడిన గుంతలు పూడ్చివేత

మరిపెడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్‌ఏ 563పై మరిపెడ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల దగ్గర ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను సోషల్ వెల్ఫేర్ గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు శుక్రవారం డోజర్ సహాయంతో పూడ్చి వేశారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ ప్రిన్సిపాల్ దయాకర్ మాట్లాడుతూ ఇటీవల గురుకుల సమీపంలో రోడ్డు ప్రమాదాలు తరుచూ జరుగుతుండడంతో స్కూల్ టీచర్లమందరం తలోచేయివేసి చేసిన ఆర్థికసాయంతో గుంతల పూడ్చివేసే పని చేపట్టినట్లు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి

తొర్రూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : బాలల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తొర్రూరుకు చెందిన డొనికెన కుమారస్వామి నియమితులయ్యారు. శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి చంద్రశేఖర్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న కుమారస్వామికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించామన్నారు. జిల్లాలో బాలల పరిరక్షణ, అంటరానితనం రూపుమాపడంపై ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి నియించామన్నారు. కుమారస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

కామింగ్ రైటింగ్ పోటీలకు విద్యార్థులు

జనగామ కల్చరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ప్రపంచ జనాభా దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కామిక్ రైటింగ్ పోటీల్లో 72 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు డీఈవో డి.భోజన్న తెలిపారు. శుక్రవారం జన గామలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఎస్‌సీఈఆర్‌టీ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి కామిక్ రైటింగ్ పోటీలు జరిగాయి. బహుమతి ప్రదానోత్సవంలో డీఈవో హాజరై మాట్లాడుతూ పోటీల్లో విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శించా రన్నారు. విజతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతల కామిక్ రైటిం గ్ పత్రాలను ఎస్‌సీఈఆర్‌టీకి పంపించి, వారు ప్రచురించే కామిక్ రైటింగ్ బుక్‌లో ప్రచురిస్తామని ఏఎంవో బొమ్మన బోయిన శ్రీనివాస్ తెలిపారు. కాగా ఈ పోటీలకు ఉపాధ్యాయులు శామ్యూల్, ఆనంద్, నవీన్, అనిల్, యూఆర్‌ఎస్ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

జనగామ కల్చరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జనగామలోని ఉమాపతి భవన్‌లో టీపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు నల్లనాగుల రాజు అధ్యక్షత వహించగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను విడుదల చేయాలని, పీఆర్సీ ప్రకటించాలని కోరారు.

విద్యారంగానికి 20% బడ్జెట్ కేటాయించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంకుషావలి, రాష్ట్ర కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి, జిల్లా బాధ్యులు సత్యనారాయణరెడ్డి, వజ్రయ్య, రాజారెడ్డి, లక్ష్మణ్‌జీ, రాజేందర్, ప్రభాకర్, శారద, కవిత పాల్గొన్నారు.

ద్రవ రూపంలో నానో డీఏపీ

- రైతులకు ఎంతో ప్రయోజనం
- ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం



నానో డీఏపీ

వెంకటాపూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం గుళికల రూపంలో ఉన్న యూరియా, డీఏపీలకు బదులుగా ద్రవ రూపంలో తయారు చేస్తోంది. దీంతో రైతులకు రవాణా, దూర భారం తగ్గుతుంది. అర లీటరు నానో యూరియా, డీఏపీ ఒక బస్తా యూరియా, డీఏపీతో సమానం. పత్తి, కురగాయాల సాగుకు పైపాటుగా పిచికారి చేయాలి. దుకాణం నుంచి తీసుకురావడం, పొలానికి తీసుకుపోవడం నానో యూరియా, డీఏపీ చాలా సులువు. అదే బస్తా తీసుకెళ్లడంతో అన్నదాతలకు భారం అవుతుంది. ఒక బస్తా యూరియా ఎకరా పొలంలో వాడంతో 60 శాతం మాత్రమే మొక్క గ్రహించగలుగుతుంది. మిగితా 40 శాతం గాలిలో కలిసి వాయు కాలుష్యం ఏర్పడుతుంది. డీఏపీ కూడా దుక్కిలో వేయాల్సి ఉన్నా పైపాటుగా వేయడంతో నష్టమే కానీ, మొక్కకు ఎలాంటి ఫలితం దక్కదు.

రైతులు నానో యూరియా, డీఏపీలను నేరుగా కానీ ఏదైనా పురుగు మందులో కలిపి పతిపై పిచికారి చేయాలి. పిచికారి చేయడంతో నేరుగా ఆకుల ద్వారా మొక్క వంద శాతం గ్రహిస్తుంది. రసాయనిక ఎరువులు నేరుగా భూమిలో వేయడంతో భూ సాంద్రత తగ్గుతుంది. వర్షాభావ పరిస్థితిలో, అధిక వర్షపాతంలోను నానో యూరియాను పంపుతో పిచికారి చేయొచ్చు. దీంతో పంట ఎదుగుదల ఎక్కడా ఆగదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం డీఏపీని కూడా ద్రవ రూపంలో తయారు చేస్తుంది. రైతులు సేంద్రియ ఎరువులను భూమిలో వేసి కలియ దున్నుకొని నానో ఎరువులను పంటలపై పిచికారి చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారి మాదూరి శైలజ తెలిపారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం..



ప్రస్తుతం పత్తి విత్తనాలు విత్తుకొని నెల రోజులు కావొస్తుంది. వర్షాలు అంతంత మాత్రంగానే కురుస్తున్నాయి. పైపాటుగా నానో డీఏపీ మొదటిసారి పిచికారి చేసుకోవచ్చు. తిరిగి రెండోసారి 50 రోజులకు పిచికారి చేసుకోవాలి. ఎకరాకు ఒక లీటరు రెండు దఫాలుగా పిచికారి చేయాలి. నానో ఎరువులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇంకా చాలా మంది రైతులకు నానో డీఏపీ, యూరియాపై అవగాహన లేదు. ప్రతి ఫర్టిలైజరు దుకాణంలో విరివిగా నానో యూరియా, డీఏపీలను అందుబాటులో ఉంచాలి. రానురాను అన్ని రసాయనిక ఎరువులు ద్రవ రూపంలో వస్తాయి. - మాదూరి శైలజ, మండల వ్యవసాయ శాఖ అధికారి

గోదావరి పరవళ్లు

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పోటెత్తుతున్న ప్రవాహం



చత్తీస్‌గఢ్ వైపు నుంచి బస్సులు నిలిచిపోవడంతో వరదనీరులో నడిచి వస్తున్న ప్రయాణికులు

- రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో..
- భూపాలపట్నం-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలకు బ్రేక్
- పేరూరు వద్ద 15.42 మీటర్లకు చేరిన నీటి ప్రవాహం

వాజేడు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీరుతో గోదావరి వరద ప్రవాహం ఒక్కసారిగా పెరిగిపోయింది. ములుగుజిల్లా వాజేడు మండలంలోని పేరూరు వద్ద ఉదయం 6గంటలకు 14.70 మీటర్ల నీటిమట్టంతో ఉన్న ప్రవాహం 8గంటలకు 14.92 మీటర్లు, 10 గంటలకు 15.12 మీటర్లు, 12గంటలకు 15.21 మీటర్లు, 2గంటలకు 15.29 మీటర్లు, 4గంటలకు 15.36 మీటర్లు, 5గంటలకు 15.39 మీటర్లు, సాయంత్రం ఆరుగంటలకు 15.42 మీటర్ల నీటి ప్రవాహంతో క్రమేణా గోదావరి పెరుగుతుందని సీడబ్ల్యూసీ అధికారులు పేర్కొన్నారు. అకస్మాత్తుగా గోదావరికి వరద ఉధృతి పెరగటంతో మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండల కేంద్రం నుంచి గుమ్మడిదొడ్డి వెళ్లే రహదారి, పూసూరు-ఏడ్జర్లపల్లి, పేరూరు-చంద్రుపట్ల, కోయవీరాపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పూసూరు-ముళ్లెకట్ట వంతెన వద్ద గోదావరి వరద ఉధృతితో జలకళను సంతరించుకుంది. ఈ క్రమంలో అధికారులు ఆయా గ్రామాలలో పర్యటించి లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు, జీపీ కార్యదర్శులు వరద ఉధృతిపై నిత్యం సమీక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

జాతీయ రహదారిపై రాకపోకలకు బ్రేక్

గోదావరికి వరద నీరు పోటేత్తడంతో అంతర్రాష్ట్ర రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భూపాలపట్నం-హైదరబాద్ 163వ జాతీయ రహదారి టేకులగుడెం వద్ద ఉన్న రేగుమాగు వాగుకు వరద నీరు చేరి రహదారిని ముంచెత్తింది. దీంతో చత్తీస్‌గఢ్, తెలంగాణకు రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్, ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు, తదితర అధికారులు వరద ఉధృతిని పరిశీలించి రాకపోకలను నిలిపివేశారు. కాగా, మండలంలోని టేకులగుడెం జాతీయ రహదారి పై ఉన్న రేగుమాగు వాగు వరద ఉధృతి కారణంగా అంతర్రాష్ట్ర రాకపోకలను నిషేదిస్తున్నట్లు ములుగు జిల్లా ఎస్పీ శభరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. వరద ఉధృతి తగ్గే వరకు వంతెన పై ప్రయాణాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై ఉన్న వరదలో ఎవరూ దాటకుండా బారికేడ్లు, పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ప్రయాణాలు అత్యవసరమైతే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా ప్రయాణం చేయాలని సూచించారు.

మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో....

ఏటూరునాగారం రూరల్ (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద ఉధృతి పెరిగింది. శుక్రవారం సమ్మక్క బ్యారేజ్ గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేయడంతో ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి క్రమ క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం పుష్కరఘాట్ వద్ద ఉదయం 8 గంటలకు గోదావరి నీటిమట్టం 13.990 మీటర్లు ఉండగా మధ్యాహ్నం 2 గంటలకు 13.580మీటర్లకు చేరి క్రమంగా పెరిగింది. సాయంత్రం 5 గంటలకు పుష్కరఘాట్ వద్ద గోదావరి నీటి 14.400 మీటర్లకు చేరింది. దీంతో గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతుండడంతో మొదటిప్రమాద హెచ్చరికకు దాటి ప్రవహించనున్నట్లు జల వనరుల శాఖాధికారులు తెలిపారు. పుష్కరఘాట్ వద్ద 14.820 మీటర్లకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక, 15.820 మీటర్లకు రెండవ ప్రమాద హెచ్చరిక, 17.320 మీటర్లకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేయనున్నారు.



మంగపేట పుష్కరఘాట్ సమీపంలో ఉరుకలేస్తున్న గోదావరి



కమలాపురంలోని పొలాలకు చేరిన బ్యాక్ వాటర్

లోతట్టు ప్రాంతాలు జలమయం

మంగపేట (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో పాటు కాళేశ్వరం వద్ద లక్ష్మీబ్యారేజీ ఇతర బ్యారేజీలు, తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజీ గేట్లను ఎత్తడం, ఉప నదులు, జలపాతాల నీరు తోడు కావడంతో మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ ఇన్‌టేక్ వెల్, మంగపేట పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ప్రవాహం పెరుగుతోంది. బిల్ట్ ఇన్‌టేక్ వెల్ వద్ద శుక్రవారం ఉదయం 7.5 ఫీట్ల వరకు చేరిన గోదావరి ప్రవాహం ఆ తర్వాత కూడా కొనసాగింది. సాయంత్రానికి 8.5 ఫీట్లకు చేరింది. కమలాపురం ఎర్రవాగు, మంగపేట గౌరారంవాగు నీటికి గోదావరి వరుదపోటు కమ్మడంతో బ్యాక్ వాటర్ పొలాలకు చెరుతోంది. గోదావరి వరద పోటు పెరుగుతుండడంతో వ్యవసాయ భూములు కోతకు గురై మునిగిపోతున్నాయి. కమలాపురం, మంగపేట, గంపోనిగూడెం, బోరునర్సాపురం, పొద్మూరు రైతుల భూములు గోదావరి వరద పోటుతో కోతకు గురై నీటిలో కలిసిపోతున్నాయి. వరద ప్రవాహం పెరుగడం వలన తీర ప్రాంత గ్రామాలైన చుంచుపల్లి, వాడగూడెం, పాలాయిగూడెం, దేవనగరం, కత్తిగూడెం, అకినేపల్లి- మల్లారం లోతట్టు ప్రాంతాలకు నెమ్మదిగా వరద నీరు చేరుతోంది. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరుతుండటంతో రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్, గ్రామపంచాయతీ అధికారులు శుక్రవారం వేర్వేరుగా పర్యటించి వరద నీటి ప్రవాహాలను పరిశీలించారు. కమలాపురం, పొద్మూరు, మంగపేట, బోరునర్సాపురం తీరం గ్రామాలను తహసీల్దార్ తోట రవిందర్, ఎస్సై టీవీఆర్ సూరి, ట్రైనీ ఎస్సైలు సురేష్, శ్రీకాంత్, ఆర్ఐలు శ్రీనివాస్, ఏసుపాదంతో పాటు తీర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వరద అంచనాను పరిశీలించారు.

సమ్మక్క సాగర్‌లోకి భారీ వరద

బ్యారేజిలోని మొత్తం గేట్ల ఎత్తివేత



బ్యారేజిలోకి వస్తున్న వరద నీళ్లు

కన్నాయిగూడెం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై ఉన్న సమ్మక్క సాగర్ బ్యారేజిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో పాటు ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుండి భారీగా వరద నీళ్లు వచ్చి చేరుతుండటంతో గోదావరి ప్రవాహం ఉధృతంగా మారింది. ఎగువనుండి 7,46,410 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో బ్యారేజిలోని మొత్తం 59 గేట్లు ఎత్తి బ్యారేజిని ఫ్రీఫ్లోగా ఉంచారు. సమ్మక్క సాగర్ బ్యారేజి వద్ద 82.10 మీటర్ల నీటి మట్టం నమోదైంది.



పంపింగ్ చేస్తున్న మోటార్లు

కొనసాగుతున్న దేవాదుల పంపింగ్

కన్నాయిగూడెం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కన్నాయిగూడెం మండలంలోని గుట్టల గంగారం వద్ద ఉన్న చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులో పంపింగ్ కొనసాగుతోంది. గురువారం సాయంత్రం వరకు ఫేజ్ 2,ఫేజ్ 3లో రెండు మోటార్ల చొప్పున మొత్తం నాలుగు మోటార్ల ద్వారా నీటిని ఎత్తి పోసిన అధికారులు గురువారం రాత్రికి ఫేజ్2 లోని రెండు మోటార్లను నిలిపివేసి ఫేజ్3 లోని రెండు మోటార్ల ద్వారా 583 క్యూ సెక్కుల నీటిని పంపింగ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్ననికి ఫేజ్ 1 లో మరో మోటారు ను ఆన్ చేసి మొత్తం మూడు మోటార్ల ద్వారా పంపింగ్ కొనసాగిస్తున్నారు. ఫేజ్ 1 లో ఒక మోటారు,ఫేజ్ 2 లో రెండు మోటార్లు మొత్తం 3 మోటార్ల ద్వారా 831 క్యూ సెక్కుల నీటిని భూపాలపల్లి జిల్లా భీం ఘనపూర్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తున్నారు. దేవాదుల ఇన్‌టేక్ వెల్ వద్ద 83.3 మీటర్ల నీటి మట్టం నమోదైంది.



పేరూరు-చంద్రుపట్ల మద్య ఉన్న మరిమాగు వాగు వంతెన పై వరద నీరు

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద

8.68లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్ రూరల్, జూలై 11 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రభావం కొనసాగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఇన్‌ఫ్లో భారీగా నమోదవుతుంది. శుక్రవారం బ్యారేజీలోకి 8.68 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదుకాగా, 85 గేట్లను ఎత్తి అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద నీటి మట్టం 8.60 మీటర్లుగా ఉంది.

కాళేశ్వరం వద్ద ప్రాణహిత పరవళ్లు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రాణహిత నది పరవళ్ళు తొక్కుతోంది. మహరాష్ట్రలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు భారీ వరద కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో గోదావరి నది నిండుగా ప్రవహిస్తుంది. శుక్రవారం సాయంత్రం మొదటి 11.79 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుంది. ఈ ప్రవాహం 12.200 మీటర్లు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

తప్పుల తడకగా మోమోలు, ప్రొవిజినల్స్

- ఎంబీఏలో సీట్లు కోల్పోయిన విద్యార్థులు
- హనుమకొండలో ప్రముఖ విద్యాసంస్థ నిర్వాకం

హనుమకొండ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఇవి చేసే తప్పులకు వారి జీవితాలు బలవుతున్నాయి. ఉన్నత చదువులు చదివే అవకాశాలను కోల్పోతున్నారు. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లాలో పేరున్న ఓ విద్యాసంస్థలో కొందరు విద్యార్థులు ఇటీవల బీబీఏ పూర్తి చేశారు. వీరంతా ఎంబీఏలో చేరేందుకు ఇతర విద్యా సంస్థలో దరఖాస్తులు చేసుకున్నారు. ప్రవేశాల సందర్భంగా సర్టిఫికెట్లను పరిశీలించగా వాటిలో అనేక తప్పులు ఉన్నట్టు వెల్లడైంది.

ఈ విద్యాసంస్థ ఇచ్చిన మెమోలతో పాటు, ప్రొవిజినల్స్‌లో సైతం తప్పులు ఉన్నట్టు గుర్తించారు. బీబీఏ మూడో సెమిస్టర్, ఆరో సెమిస్టర్ మెమోలలో గ్రేడ్ల విషయంలో అన్నీ తప్పులే ఉన్నాయని, వాటి మీద ఉన్న క్యూఆర్ కోడ్ కూడా పని చేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. దీంతో ఎంబీఏలో సీటు ఇవ్వడానికి సదరు విద్యాసంస్థలు నిరాకరించాయని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విద్యాసంస్థకు వచ్చి మొరపెట్టుకోవడంతో మెమోలు, ప్రొవిజినల్స్‌లో తప్పులను గమనించి నాలికకర్చుకున్నారు. వాటిని సరిచేసి ఇవ్వడానికి వారం పడుతుందని చావుకబురు చల్లగా చెప్పారు.

బయట అడ్మిషన్లు పూర్తయి తమ పిల్లలు సీటు కోల్పోయే పరిస్థితి ఉందని తల్లిదండ్రులు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకునేవారు లేకుండా పోయారన్నారు. ప్రైవేటు విద్యాసంస్థ వారు తప్పులు దిద్ది ఇచ్చేసరికి పుణ్యకాలం గడిచిపోయి తమ పిల్లలు ఎంబీఏ సీట్లు కోల్పోయారని, ఒక సంవత్సరం వృథా అయిందని పలువురు తల్లిదండ్రులు వాపోయారు. విద్యాసంస్థ నిర్వాహకులు మార్కుల మోమోలను తయారు చేసేప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మంత్రి సీతక్క

గోవిందరావుపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : గిరిజన మహిళలు ఆర్థికం గా అభివృద్ధి చెందాలని మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని మొట్లగూడెం గ్రామంలో రాండ్‌స్టాడ్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్, సయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ సహకారంతో సమ్మక్క,సారలమ్మ ఆదివాసీ సహకార సమాఖ్యకు కేటాయించిన అడ్డాకుల ప్లేట్ తయారీ యూనిట్‌ను ఆమె శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు వన మహోత్సవంలో భాగంగా ఆమె మొక్కను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గిరిజనులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, గిరిజనులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ఎఫ్‌డీవో రమేష్, ఎఫ్ఆర్‌వో అబ్దుల్ రహమాన్, రాండ్‌స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అక్యూల్, స్వప్న విట్టల్, మిక్కిలినేని సంయుక్త, ఫైల్ దాసికా, సీఎస్ఆర్ టీం సభ్యులు ప్రణధిపూర్ణ, శైలజ, వంశీకృష్ణ, వినయ్, స్మిత, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కాగా, మంత్రి సీతక్క ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీ పరిదిలో గల చింతలమోరి గొత్తికోయగూడెంలో శుక్రవారం పర్యటించారు. రాండ్‌స్టాడ్, స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు కుర్చీలు, స్కూల్ బ్యాగులు, ఆట వస్తువులు, పుస్తకాలను అందచేశారు.



అడ్డాకుల ప్లేట్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క



అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

రెండో రోజూ కొనసాగిన శాకంబరీ ఉత్సవాలు

- వేల సంఖ్యలో దర్శించుకున్న భక్తులు
- అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని

వరంగల్ కల్చరల్, జూలై11 (ఆంధ్రజ్యోతి): భద్రకాళి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు రెండో రోజూ కొనసాగాయి. దివ్యమైన రూపంతో శాకంబరీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. భక్తులకు శాకంబరీ కూరగాయల ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో శేష భారతి, సూరింటెండెంట్ అద్దంకి విజయ్‌కుమార్, అర్చకులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

గణనీయంగా పెరిగిన ఆదాయం

భద్రకాళి అమ్మవారి ఆదాయం ఈసారి గణనీయంగా పెరిగింది. 2024లో శాకంబరీ ఉత్సవాల ముగింపు రోజున టికెట్లు, ప్రసాదాల ద్వారా రూ. 4,01,127 ఆదాయం రాగా ఈ ఏడాది రూ.6,00,005 చేకూరింది. గత ఏడాదితో పోలిస్తే దాదాపు రూ.2లక్షలు అదనంగా లభించింది. కాగా, గత సంవత్సరం 15 రోజుల ఆదాయం రూ. 33,41,665 రాగా, ఈసారి రూ.48,00,274 ఆదాయం లభించింది. గత ఏడాది కంటే రూ.15 లక్షల అదనపు ఆదాయం లభించింది. ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే గాక దేశ, విదేశాలనుంచి కూడా అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు. దీంతో అమ్మవారి ఆదాయం గణనీయంగా పెరిగింది.

సోమనాథా.. మన్నించు

- ఆదికవికే కరువైన ఆలనాపాలన
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పాల్కూరికి స్మృతి వనం
- ఉపయోగంలోకి తేవాలని కవులు, రచయితలు విజ్ఞప్తి





గదుల లోపలి భాగంలో అధ్వానంగా ఉన్న దృశ్యం, ధ్వంసమైన కిటికీలు

పాలకుర్తి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : తొలి తెలుగు విప్లవకవి, బసవ పురాణం గ్రంథకర్త పాల్కూరికి సోమనాథుడు జన్మించిన నేల పాలకుర్తి. ఆయన గుర్తుగా నిర్మించిన స్మృతివనం నేడు ఆలనాపాలనా లేక అధ్వానంగా తయారైంది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి 50 అడుగుల దూరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి రూపాయలతో సోమనాథుడి పేరుతో స్మృతి వనం నిర్మించింది. 2023 ఆగస్టు 4న అప్పటి మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి దాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆ తర్వాత ప్రభుత్వం మారింది. దాన్ని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో మందు బాబులకు అడ్డాగా మారిపోయింది. గదుల్లో మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. తలుపులకు తాళాలు వేయక పోవడంతో కిటికీల అద్దాలను ఆకతాయిలు ధ్వంసం చేశారు. లైట్లు వెలుగక చీకట్లోనే ముగ్గుతోంది.



స్మృతివనాన్ని ఉపయోగంలోకి తేవాలి

సోమనాథుడి జన్మస్థలంలో స్మృతివనం నిర్మించి ఒక సాహితీ కేంద్రంగా మలచడానికి అప్పటి ప్రభుత్వం దేశంలోనే ఏ కవికి లేనంత భారీ శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. ఇంకా మరికొన్ని పనులు పూర్తి చేస్తే సోమనాథుడి స్మృతివనం దేశంలోనే కవుల జన్మస్థలాలకు తలమానికంగా ఉండేది. ప్రస్తుత పాలకులు మిగతా పనులు పూర్తి చేయాలి. శిథిలావస్థకు చేరకముందే సోమనాథుడి స్మృతివనాన్ని వినియోగంలోకి తేవాలి.

- డాక్టర్ రాపోలు సత్యనారాయణ, కవి, రచయిత పాలకుర్తి

తలుపు తాళాలు లేక..

ఈ ప్రాంతంలో ఆసక్తి ఉన్న యువకులను కవులుగా, రచయితలుగా తీర్చిదిద్దేందుకు పాల్కూరి సోమనాథుడి పేరుతో అప్పటి ప్రభుత్వం స్మృతివనాన్ని నిర్మించింది. సాహితీవేత్తలు, వర్ధమాన రచయితలు సమావేశాలు జరుపుకునేందుకు మూడు హాల్‌లను నిర్మించింది. కవుల సాహిత్యాన్ని భద్రపరిచేందుకు గ్రంథాలయం కూడా నిర్మించింది. కాని దీని రక్షణ కోసం కనీసం అటెండర్‌ను కూడా నియమించకపోవడంతో ఆకతాయిలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం దీని నిర్వహణ ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఉందో కూడా ఎవరికీ తెలియడం లేదు.



పాలకుర్తిలో సోమనాథుడి స్మృతివనం

పశువుల సంతలా స్మృతివనం..

పాల్కూరికి స్మృతివనం గేటు నుంచి మొదలుకొని స్మారక చిహ్నం వరకు సీసీ రోడ్డు మొత్తం పేడతో నిండి ఉంది. లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి సమీపంలో ఉండడంతో ఆలయానికి వచ్చే భక్తులు కూడా ఆ పక్కకు రావడానికి ఇష్టపడడం లేదు. రెండు నెలల నుంచి పశువుల సంతలా తయారైంది. పక్కన పచ్చని గడ్డితో ఉండాల్సిన గార్డెన్ పశువుల కొట్టంలా తయారైంది. శిథిలావస్థకు చేరకముందే స్మృతి వనాన్ని పరిరక్షించాలని, వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు, కవులు, కళాకారులు, రచయితలు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా బంధు సైదులు, గౌరవ అధ్యక్షుడిగా వెంకటరెడ్డిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన మహబూబాబాద్, తొర్రూరు డివిజన్‌ల అధ్యక్షులు కుమారస్వామి, కిశోర్‌లకు సైదులు, వెంకట్‌రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

కరాటేతో మనోధైర్యం పెరుగుతుంది

● లయన్స్ క్లబ్ మానుకోట శాఖ అధ్యక్షుడు వీరన్న



సోహ తబుస్సం, వెంకట్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ మానుకోట శాఖ అధ్యక్షుడు డాక్టర్ వీరన్న

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై11 (ఆంధ్రజ్యోతి) : కరాటేతో మనోధైర్యం పెంపొందుతుందని లయన్స్‌క్లబ్ మానుకోటశాఖ అధ్యక్షుడు డాక్టర్ బి.వీరన్న అన్నారు. మహబూబాబాద్‌లో శుక్రవారం జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు సోహ తబుస్సం, వెంకట్‌లను శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 1 నుంచి 6 వరకు జరిగిన 24వ జూనియర్ జాతీయ పుష చాంపియన్ షిప్ పోటీల్లో సోహత బుస్సమ్ బ్రౌన్ మెడల్, వెంకట్ సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ సన్నఉల్ల బీస్ మహబూబ్ పాల్గొన్నారు.

చంద్రశేఖర్ వర్ధంతిని జయప్రదం చేయండి

మహబూబాబాద్ రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : విప్లవ పోరాట యోధుడు, రైతు కూలీ సంఘం నాయకులు రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న పిలుపునిచ్చారు. ఈనెల 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే ప్రథమ వర్ధంతి సభ పోస్టర్లను మహబూబాబాద్ అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ గత 50 సంవత్సరాలుగా విప్లవోద్యమంలో పని చేస్తూ రహస్య జీవితాన్ని గడిపారని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, వెంకన్న, రాంచందర్ పాల్గొన్నారు.

విశ్రాంతి భవనానికి నిధులు మంజూరు

నెల్లికుదురు, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం శిథిలావస్థకు చేరుకోగా, ఇటీవల ప్రభుత్వం విశ్రాంతి భవనం నిర్మాణ కోసం రూ.3.5 కోట్లు విడుదల చేసిందని మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. విశ్రాంతి భవనంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీసీకు 42 శాతం అమలు పట్ల కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్‌రెడ్డి కృషితోనే విశ్రాంతి భవనం, షాపింగ్ కాంప్లెక్స్‌లకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. వేం నరేందర్‌రెడ్డి కృషితో నెల్లికుదురు అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. మండల అధ్యక్షుడు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, వలబోజు వెంకటేశ్వర్లు, ఆకుల నర్సయ్య, కొమురెల్లి, కిషన్‌రావు, పల్లె యాకయ్య, యాసం యాకయ్య, కిషన్‌నాయక్, వెంకట్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

చీకట్లో మగ్గుతున్న మునిసిపాలిటీ కూడళ్లు

● కేసముద్రంలో వెలుగని సోలార్ లైట్లు


కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో రెండు నెలలుగా వెలగని సోలార్ లైట్లు

కేసముద్రం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) :కేసముద్రం మునిసిపాలిటీ కేంద్రంలోని కూడళ్లలోని సోలార్ లైట్లు నెలల తరబడి వెలగడంలేదు. కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్, అమరవీరుల స్థూపం, పొట్టి శ్రీరాములు సెంటర్, పూలే సెంటర్ల, స్మశానవాటికలలో రూ.1.20లక్షల చొప్పున అప్పటి సర్పంచ్ భట్టు శ్రీను హయాం లో సోలార్ ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. వీటికి అమర్చిన సోలార్ ప్యానళ్లతో పగలు విద్యుత్ ఉత్పత్తి చేసి బ్యాటరీల్లో నిల్వ చేసుకొని రాత్రి అంతా లైట్లు వెలుగుతాయి. ఈ లైట్లకు బయటి విద్యుత్ సరఫరాతో సంబం ధం ఉండదు. చీకటిపడగానే వాటంతట అవే వెలుగుతూ తెల్లవారగానే ఆటోమెటిక్‌గా బంద్ అవుతూ ఉంటాయి. వీటి ఏర్పాటుతో ఆయా కూ డళ్లు ఎల్ఈడీ లైట్ల వెలుతురులో మెరిసిపోయాయి. వర్షాకాలంలో రాత్రివేళ విద్యుత్ సరఫరా బంద్ అయినప్పటికీ కూడళ్లలో మాత్రం ఈ లైట్లు యధావిధిగా వెలుగుతూ అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

అలాంటి సోలార్ లైట్లు కొన్ని నెలలుగా వెలగపోవడంతో ఆయా కూడళ్లు చీకట్లో మగ్గుతున్నాయి. స్మశానవాటిక వద్ద సోలార్ లైట్లు వెలగకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు వచ్చిన ప్రజలు సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన లైట్లు నెల ల తరబడి వెలగకపోయినప్పటికీ సంబంధిత అధికారులు వాటిని మరమ్మతులు చేయించడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని సోలార్ లైట్లకు బ్యాటరీలు కాకుండా నేరుగా విద్యుత్ కలెక్షన్లు ఇవ్వడం తో కరెంటు పోయిన సమయంలో బంద్ అవుతున్నాయి. ఇప్పటికైనా సోలార్ లైట్లను మరమ్మతులు చేయించి వెలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆయా కూడళ్లలోని పలువురు కోరుతున్నారు.

ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదు



కూడళ్లలో సోలార్ లైట్లు నెలల తరబడి వెలగకపోయినప్పటికీ సంబంధిత మునిసిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. మునిసిపాలిటీ సెంటర్లలో వీధిలైట్లు, షాపుల్లోని లైట్లే ప్రజలకు దిక్కవుతున్నాయి. స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించేందుకు చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే సోలార్ లైట్లను మరమ్మతులు చేయించి వెలిగించాలి.

- చిట్యాల వీరన్న తెలంగాణ వాచ్‌డాగ్ అధ్యక్షుడు, కేసముద్రం

పేద పిల్లలకు సాయం చేయాలి

●టీపీ జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ మైస శ్రీనివాస్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద పిల్లలకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చి, చేయూతనివ్వడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) రాష్ట్ర కో-కన్వీనర్, పూర్వ టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మైస శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ పరిధిలోని ఏటిగడ్డతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం నూతన దుస్తులు, పెన్నులు, నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు మొదలగు సామగ్రిని రాజ్యలక్ష్మీ డ్రెస్సెస్ ప్రొప్రైటర్ రవి, మైస శ్రీనివాస్, తొడేటి వెంకన్నల సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా మైస శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి చెన్నై ప్రాంతం నుంచి వలస వచ్చిన పిల్లలను పాఠశాలలో చేర్పించుకొని వారికి విద్యాబోధన చేస్తున్నారని తండావాసులు కూడా సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి పాఠశాలలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ, సీఆర్పీ అరుణ, గుడ్ ఫ్రెండ్ వాకర్స్ దేవ్‌సింగ్, రాంబాబు, కిషన్, జానీ, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, అంగన్వాడీ టీచర్ అరుణ పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులు, నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న దాతలు

● మహబూబాబాద్ మండలంలోని సంద్రలగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నేబ్రస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి ఆధ్వర్యంలో టీ షర్టులు, టై, బెల్టులు అందజేశారు. హెచ్ఎం పెనుక అనసూర్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, మేకల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ జక్కు లక్ష్మయ్య, కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జి.ఉప్పలయ్య, ఉపాధ్యాయులు నీరజ, సుహాసిని, సీఆర్పీ అరుణ, గ్రామస్థులు రాజు, ప్రసాద్, ముత్తిలింగం, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు ఒక యూరియా బస్తా


తొర్రూరులో రైతుల ఆధార్ కార్డును నమోదు చేస్తున్న పీఏసీఎస్ సిబ్బంది

తొర్రూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : రైతులకు ఎకరాకు ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నట్లు కర్షకులు వెల్లడిస్తున్నారు. దానికి తోడు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ లింక్‌తోనే పంపిణీ జరుగుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు. ఒక యూరియా బస్తాకు రూ.266 ధర చొప్పున విక్రయిస్తున్నప్పటికీ రైతులకు అవసరమైన యూరియా ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కావాల్సిన రైతులు ఖచ్చితంగా తమ ఆధార్, పట్టాదారు పాసుపుస్తకంతో వచ్చి ఓటీపీ ధ్రువీకరించిన తరువాతనే పీఏసీఎస్ దుకాణం వద్ద బస్తాలు ఇస్తున్నారు. అధికారులు మాత్రం యూరియా కొరత వస్తుందని ఆందోళనతో బ్లాక్‌మార్కెట్ పోకుండా ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నప్పటికీ మండలంలోని యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం యూరియా మొక్కజొన్న, పత్తి పంటకు మాత్రమే ఉపయోగిస్తున్నారు. మండలంలో మొత్తం 33 ఫర్టిలైజర్ షాపులు ఉండగా 10 షాపుల్లోనే యూరియా అందుబాటులో ఉందని అధికారులు వెల్లడిస్తున్నాయి. అదే అదునుగా భావించిన ప్రైవేట్ షాపు యాజమానులు రూ.330 చొప్పున యూరియాను విచ్చలవిడిగా విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలానికి 2805 మెట్రిక్ టన్నుల

● ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం లింక్‌తోనే పంపిణీ

యూరియా అవసరం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 500మెట్రిక్ టన్నుల యూరియా రాగా, 200 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. అయితే మండలంలో 7900 ఎకరాల్లో పత్తి, 90 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేసినప్పటికీ వానాకాలం వరి సాగు సుమారు 18,800 ఎకరాల్లో సాగు రైతులు సిద్ధమవుతున్నారు. ప్రతీ రైతుకు యూరియా అందేవిధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఏవో రామనర్సయ్యను వివరణ కోరగా.. రైతులు ముందస్తుగా యూరియాను తీసుకొని స్టోర్ చేసే అవకాశం ఉందని ఆధార్ లింక్‌తో పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతానికి మండలంలోని 10షాపుల్లో 200మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా సిద్ధార్థ



మహబూబాబాద్ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా మానుకోట పట్టణానికి చెందిన అనుమాల సిద్ధార్థ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ పద్మశాలి భవనంలో శుక్రవారం సంఘం బాధ్యుల సమక్షంలో సభ్యులంతా సమావేశమై యూత్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గడిల వినోద్, కోశాధికారిగా మెతుకు భాస్కర్, ఉపాధ్యక్షుడిగా బత్తుల కృష్ణ ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు, గద్దె రవి, అనుమాల వెంకటేశ్వర్లు, చలమల నారాయణ, బొమ్మ వెంకటేశ్వర్లు, కోమాకుల రాజేశ్వర్, కూరపాటి ఆదినారాయణ, కూరపాటి శ్రీను, కల్వకుంట్ల శ్రీను, మామిడాల శ్రీను, నక్క ఉపేందర్, గోషికొండ శేఖర్, కైరంకొండ వీరన్న, మేక నరేందర్, రాపాక కృష్ణ, కంధగట్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి


మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్

మహబూబాబాద్ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ హయంలో ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నాడు సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాట కేసులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కోర్టుకు శుక్రవారం సీపీఐ, ఏఐటీయూసీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కుతూ, పోరాడే వారిపై కేసులు పెడుతూ మాజీ సీఎం కేసీఆర్ నియంత పాలన సాగించారని విమర్శించారు. నాడు ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విద్యావైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్‌లో ఈ నెల 12, 13 తేదీల్లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యావైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి బొట్ల గౌతం పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పీడీఎస్‌యూ సమావేశంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక అవగాహన, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కృషిలో భాగంగా విద్యావైజ్ఞానిక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా భారత రాజ్యాంగం విలువలను ధ్వంసం చేస్తుందన్నారు. ఈ వైజ్ఞానిక తరగతులకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, రమేష్ పట్నాయక్, ఆవుల అశోక్, కొత్తపల్లి రవి హాజరుకానున్నారని తెలిపారు. ఈ తరగతులకు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బానోత్ నందీశ్వర్, నరేందర్, రవీందర్, శ్యామ్, రఫిక్, అనిల్, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ పెండింగ్ బిల్లులను చెల్లించాలి


విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందిస్తున్న నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నేతలు

మహబూబాబాద్ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సెలూన్‌షాపులకు విద్యుత్ పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరికుంట్ల నాగన్న, పట్టణాధ్యక్షుడు జంపాల గోపి డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో విద్యుత్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయాల్లో శుక్రవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నాయీ బ్రాహ్మణ కులస్థులకు సెలూన్ షాపుకు ఉచితంగా 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరాను అందించారని వాటి పెండింగ్ విద్యుత్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. జంపాల దుర్గేష్, ప్రశాంత్, ఉపేందర్, శ్రీను, రంగన్న, నవీన్, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి


రామకృష్ణారెడ్డి (ఫైల్)

కేసముద్రం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వాలని ఇంటికి వచ్చి గొడవ చేయడంతో అవమాన భారంతో మూడు రోజుల క్రితం గడ్డిమందు తాగగా చికిత్సపొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. హైదరాబాద్ బండ్లగూడకు చెందిన కోమటిరెడ్డి రామకృష్ణారెడ్డి(42) కేసముద్రంలో అద్దెకు ఉంటూ కురవి మండలం గుండ్రాతిమడుగు రైల్వేస్టేషన్‌లో రైల్వేకీమెన్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లికి చెందిన తోటి రైల్వేఉద్యోగి భార్య వద్ద రూ.3లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇందులో కొన్ని డబ్బులు చెల్లించగా మిగిలిన డబ్బుల కోసం రామకృష్ణారెడ్డి ఇంటికి సదరు మహిళ వచ్చి ఆయన ఇంట్లో లేకపోవడంతో ఫోన్లో దూషించింది. దీంతో అవమానభారంతో ఈనెల 9న గడ్డిమందు తాగి రాజీవనగర్‌తండా సమీపంలో పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఆయన్ను తొలుత మహబూబాబాద్ అక్కన్నుంచి వరంగల్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. మృతునికి కుమారుడు ఉన్నారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత

(5వ పేజీ తరువాయి)

జరిగిన సమావేశంలో కుటుంబ నియంత్రణకు కృషి చేసిన వైద్యులను ఘనంగా సన్మానించారు.

ఫైలేరియా నివారణకు కృషి చేయాలి..

ఫైలేరియా నియంత్రణకు ప్రతీ వైద్యుడు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్ అన్నారు. జిల్లా ఐఎంఏ కార్యాలయంలో జాతీయ ఫైలేరియా నియంత్రణలో భాగంగా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో ఆరు పీహెచ్‌సీలు, వాటి ఉప కేంద్రాల వైద్యాధికారులకు సమీక్ష నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సారంగం, లక్ష్మీనారాయణ, మాస్ మీడియా ఇన్‌చార్జి ప్రసాద్, పురుషోత్తం, కేవీ రాజు, రామకృష్ణ, స్వామి, షాహిముద్దీన్, లింగారెడ్డి, అనిల్ ఉన్నారు.

పారిశుధ్యంపై అప్రమత్తంగా ఉండాలి

(5వ పేజీ తరువాయి)

ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే చాన్సు ఉందన్నారు. మండల పరిషత్ అధికారులు, ఇతర సిబ్బంది సమయపాలన పాటించి గ్రామాల్లో అభివృద్ధికి అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మల్లికార్జున్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

సకల జనులను మోసం చేసిన బీఆర్ఎస్

(5వ పేజీ తరువాయి)

బడుగు, బలహీన వర్గాలకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్ కల్పనకు కాంగ్రెస్ సర్కార్ పూనుకోవడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. పేదల పక్షాన నిలిచే మంత్రి సీతక్కను విమర్శించే నైతికత బీఆర్ఎస్‌కు లేదన్నారు. సమావేశంలో బానోత్ ప్రసాద్, అనంతుల రాజమ్మ, కోమాకుల రాజేశ్వర్‌రావు, బట్టు బాబ్‌సింగ్, శివ, చిరంజీవి, పింద్రాల రాందాసు, సరస్వతి, సలీం పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు పీహెచ్‌డీ పట్టాపై హర్షం



డాక్టరేట్ పట్టా తీసుకుంటున్న భూక్య వెంకటేశ్వర్లు

కొత్తగూడ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేణ్యాతండా గ్రామానికి చెందిన భూక్య వెంకటేశ్వర్లు గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. భూక్య బిచ్యా-బిక్నీ దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు కాకతీయ యూనివర్సిటీలోని విద్యా విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఇటీవల యూనివర్సిటీలో నిర్వహించిన 23వ స్నాతకోత్సవంలో జిష్ణుదేవ్ శర్మ, వైస్‌చాన్సలర్ ప్రతాప్‌రెడ్డి నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. వెంకటేశ్వర్లు 10వ తరగతి వరకు మండలంలోని సాధిరెడ్డిపల్లిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో, నర్సంపేటలో ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేశారు. డాక్టరేట్ పట్టా పొందిన వెంకటేశ్వర్లును రేణ్యాతండా గ్రామస్థులతో పాటు పలువురు అభినందించారు.

'జీరో దందాను అరికట్టాలి'

బయ్యారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఏజెన్సీ ప్రాంతాలే లక్ష్యంగా పలువురు వడ్డీ వ్యాపారులు సాగిస్తున్న జీరో దందాను అరికట్టేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. వడ్డీ వ్యాపారుల దోపిడీని నిరసిస్తూ శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఏజెన్సీ రైతుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య మాట్లాడుతూ బయ్యారంతో పాటు కొత్తగూడ, గంగారం తదితర ఏజెన్సీ మండలాల్లో వడ్డీ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు, రైతులు నరసింహ, ఐలయ్య, వెంకటేశ్వర్లు, యాకన్న, మురళీకృష్ణ, బిక్షం, నాగేశ్వరరావు, రాకేష్, జనార్దన్, నారాయణ, వీరన్న, శోభన్, రాము, హోళి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

డోర్నకల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : డోర్నకల్ మండలంలోని తోడేళ్లగూడెం, దుబ్బతండాల్లో మాజీ మంత్రి డీఎస్.రెడ్యానాయక్ శుక్రవారం పర్యటించి బాధితులను పరామర్శించారు. తోడేళ్లగూడెంలో మృతి చెందిన మన్నెగూడెం మాజీ పీఏసీఎస్ సభ్యుడు ఎలమంచి రామనాథం మృతదేహంను సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం దుబ్బతండలో ఇటీవల మృతి చెందిన బాదావత్ మంగమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట డోర్నకల్ పీఏసీఎస్ ఛైర్మన్ బిక్షంరెడ్డి, మహబూబాబాద్ ఏఎంసీ మాజీ ఛైర్మన్ విద్యాసాగర్, నాయకులు నంజాల మధుసూదన్‌రావు, మన్మదరావు, తాళ్లూరి సతీష్, వెంకట్రామయ్య, బోయినపల్లి వెంకన్న, మోహన్, కోటేష్‌లు ఉన్నారు.

ఉరివేసుకుని ఆత్మహత్య

డోర్నకల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాలతో మనస్తాపానికి చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన డోర్నకల్ మండలం దుబ్బతండా శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. డోర్నకల్ ఎస్సై ఉమ తెలిపిన వివరాల ప్రకారం. దుబ్బతండాకు చెందిన బానోత్ నరేష్ (29) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొద్దిరోజులుగా భార్యాభర్తల మధ్య కలహాలు చోటు చేసు కుంటుండడంతో మనస్తాపానికి గురైన నరేష్ దుబ్బతండా శివారు బూరుగుపాడు సమీపంలోని ఓ చెట్టుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు చేసుకున్నాడు. మృతుడి తండ్రి బానోత్ రామచంద్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

మహిళల భద్రతే షీటీమ్ లక్ష్యం

గార్ల జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మహిళలకు సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ముందుకువచ్చి షీటీమ్‌ను సంప్రదించాలని మహబూబాబాద్ షీటీమ్ ఎస్సై సునంద తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం గార్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మల, పాఠశాల, విశ్వశాంతి స్కూల్‌లో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై రీయాజ్ పాషా, సిబ్బంది, సుధాకర్, రామనర్సయ్య, విష్ణు, అనిల్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఈవో, ఎంఈవో పోస్టుల భర్తీ ఎప్పుడు?

కురవి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈవో పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాషి రమేష్ ప్రశ్నించారు. టీపీటీఎఫ్ సీరోలు మండలం శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయా పాఠశాలల్లో శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా 26 జిల్లాలో ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారులే ఉన్నారని విమర్శించారు. 596 మండలాల్లో ఇన్‌చార్జ్ ఎంఈవోలు ఉన్నారని, వీరందరిని ఎప్పుడు నియమిస్తారని ప్రశ్నించారు. 2 శాతం ఉపాధ్యాయులతో పర్యవేక్షకులను నియమిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అక్కినపల్లి బాబురావు, ప్రధాన కార్యదర్శి ఎస్.విద్యాసాగర్, సింగం మనోహర్, సునిల్‌కుమార్, వేణు, పి.రమేష్, శ్రీధర్, అశ్వినికుమారి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

కొత్తగూడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ దేశిరాం నాయక్ సూచించారు. కొత్తగూడలోని క్రీడా పాఠశాలలో శుక్రవారం ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల పనితీరుపై హెచ్ఎంలు, డిప్యూటీ వార్డెన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిరాంనాయక్ మాట్లాడుతూ పాఠశాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. బడిబాటలో ప్రవేశం పొందిన విద్యార్థుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు విద్యా బోధన చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డీడీ దేశిరాంనాయక్ పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. కాగా, మండలంలోని గుంజేడులో శ్రీముసలమ్మ దేవతను డీడీ దేశిరాంనాయక్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో డీప్యూటీ ఈవో సారయ్య, ఏసీఎంవో రాములు, జీసీడీవో విజయ, ఎస్‌వో కొమ్మాలు, డీఆర్‌వో శ్రీకాంత్, ఎస్‌సీఆర్పీలు, హెచ్ఎంలు, వార్డెన్‌లు పాల్గొన్నారు.

